

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు : 4

## స్థానిక సంస్థల ఎన్నికలకు నగార మొగిన వేలా

## జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి




వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్టేట్ ఎన్నికల కమిషన్..

ఎలెక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల ప్రకావర్తన నియమావళికి లోబడి విధులు నిర్వహించాలి.

లిజిల్లా పోలీసు అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

## స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ౧- రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ, శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని అన్నారు

## పువ్వుల నవ్వుల్ని పులుముకొని బతుకమ్మ బంధమై అలముకొని

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.. బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ

తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ.. తెలంగాణ సంస్కృతికి ఆనవాలు బతుకమ్మ





# పువ్వుల నవ్వుల్ని పులుముకొని బతుకమ్మ బంధమై అలముకొని

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ
తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ..
తెలంగాణ సంస్కృతికి ఆనవాలు బతుకమ్మ







**అల్లాదుర్గం సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామాలల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు భక్తి శ్రద్ధ లతో అంగరంగ వైభవంగా జరుపున్నారు.తంగేడు పువ్వుల్లు తంబాలమంతా తీరొక్క రంగుల్ల తీరిచ్చినా పువ్వు తీరొక్క రంగుల్ల తీరిచ్చినా పువ్వు బంగారు చీరలు బాజారులన్ని..బతుకమ్మ పండుగ నా తెలంగాణా.. బంతి పూల తోట నా తెలంగాణా..ప్రపంచమంతా పూలతో దేవుణ్ణి పూజిస్తే, పూలనే దైవంగా పూజించే ఏకైక పండుగ.. తెలంగాణ బతుకు పాట బతుకమ్మ తెలంగాణ బతుకు చిత్రం బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం బతుకమ్మ బతుకమ్మ. తంగేడు, గునుగు, పట్టుకుచ్చులు, బంతి, చామంతి. . ఇలా అన్ని రకాల పూలతో బతుకమ్మ ను అందంగా పెర్చుతారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేల జరుపుకునే పూల పండుగ నే బతుకమ్మ. పెత్తర అమావాస్య రోజు ఎంగిలి పూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు మొదలై, దుర్గాష్టమి రోజు, అంటే సద్దుల బతుకమ్మతో ఈ బతుకమ్మ ఉత్సవాలు ముగుస్తాయి. సద్దుల బతుకమ్మ, అన్ని బతుకమ్మలకంటే చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఎనిమిది రోజులకు కొలువుగా, తొమ్మిదో రోజున తయారుచేసే బతుకమ్మ చాలా పెద్దగా ఉంటాయి. సద్దుల బతుకమ్మ రోజున ఎన్ని రకాల పూలు దొరికితే,అన్ని రకాల పూలు పేర్చి ఎత్తైన బతుకమ్మను తయారుచేస్తారు. గునుగు పూలకు రంగులు అద్ది పెద్ద బతుకమ్మతో పాటు చిన్న బతుకమ్మ కూడా తయారు చేస్తారు. పసుపుతో గౌరీ దేవిని చేసి పూజ చేస్తారు. అమ్మవారిని పూజించిన తరువాత, మహిళలు ఒకరికొకరు పసుపు రాసుకుంటారు. తొమ్మిదో రోజు జరిగే సద్దుల బతుకమ్మను చూసేందుకు గ్రామస్థులందరూ ఒకచోట చేరుతారు. మహిళలు అందరూ ఉదయం నిద్రలేచి, ఇల్లంతా శుభ్రం తాంబూలం తీసుకుని అందులో అన్ని రంగుల పూలను వరుసలుగా పెర్చుతారు. కొందరు వలయాకారంలో అమర్చిస్తే, మరికొందరు గోపురం, స్తూపం ఆకారంలో పెర్చుతారు . గునుగు పూలకు రంగులు అద్ది వాటిని ఉపయోగిస్తారు. ఒక్కొక్క వరుస పూలను అమర్చడం ద్వారా మధ్యలో ఆకులను వేస్తూ బతుకమ్మను తయారుచేస్తారు. తర్వాత, దాన్ని పూజ గదిలో పెట్టి ధూపం, దీపంతో పూజ చేస్తారు. సద్దుల బతుకమ్మ రోజున ఐదు రకాల వంటలతో నైవేద్యాలు పెడతారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, నిమ్మకాయ అన్నం అమ్మవారికి సమర్పిస్తారు. దీనితో పాటు చక్కెర, నువ్వులు, పెసరపప్పు కలిపి, బతుకమ్మ ఉత్సవం సాయంత్రం సమయానికల్లా ఏ వీధి చూసినా బతుకమ్మలు కనువిందు చేస్తాయి. ప్రతి ఒక్కరూ తమకు కావలసిన బతుకమ్మలను తీసుకుని వస్తారు .వీటిని ఒక చోట పేర్చిచుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. తొమ్మిది వరుసలుగా చేసే బతుకమ్మ చూసేందుకు అందరూ ఎంతో ఉత్సాహంగా ఉంటారు. బతుకమ్మలతో పాటు ఆడవాళ్ళు కూడా తామేమీ తక్కువ కాదంటూ పట్టు చీరలు కట్టి,ఆభరణాలు ధరించి మెరిసిపోతారు. ఆడవాళ్ళు తల మీద బతుకమ్మలు పెట్టుకుని, ఊరి మధ్యలో లేదా చెరువు సమీపంలో తీసుకువెళ్లి పెట్టుతారు. వాటి చుట్టూ చేరి ఆటపాటలాడుతారు. చీకటి పడే వరకు అందరూ ఆనందంగా గడుపుతారు. అనంతరం, పోయి రావే బతుకమ్మ అంటూ, వెంట తీసుకువచ్చిన బతుకమ్మను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేస్తారు. తర్వాత, వెంట తెచ్చుకున్న నైవేద్యాలను ఒకరికొకరు పంచుకుంటారు.

## త్రిశక్తి అమ్మ ఆలయంలో తులాభారాలు, అక్షరాభ్యాసాలు

**కోరుట్ల :** తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలువు దీరిన త్రిశక్తి అమ్మవారి ఆలయంలో తులాభారాలు,సామూహిక అక్షరా భ్యాసాలు అత్యంత వైభవంగా నిర్వహించగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయనీలో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ - తేజస్విని దంపతుల కుమారుడు షహిష్ణవ్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగారమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తులాభారం కొంగుబంగారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్,

## పవిత్రమైన పండగల వేళ ఎలక్షన్ ట్రైనింగ్ క్యాంపులు తగదు

**రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన విశ్వహిందూ పరిషత్**

**ఏ హిందూ వ్యతిరేక చర్య అని ఆరోపణ**

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ ట్రైనింగ్ క్యాంపులకు రావాలని ఆగమేఘాలపై ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయం కాదని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 29వ తేదీన మూల నక్షత్రం, అమ్మవారికి పవిత్రమైనటువంటి శుభదినం కావడం … అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ అయిన బతుకమ్మ సంబరాలు జరుగుతున్న శుభ సందర్భంగా వాటన్నిటిని రద్దు చేసుకొని ట్రైనింగుకు రావాలని ఆదేశాలు జారీ చేయడం తగదని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఎలక్షన్ కమిషన్ తీరును తప్పుపట్టారు. ఇది హిందూ వ్యతిరేక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్లు నిర్వహించుకోవాల్సిందేనని, అయితే పండగ తర్వాత వారికి ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉద్యోగులు, మహిళలు అందరు కూడా సెలవుల రీత్యా వారి వారి స్వగ్రామాలకు

## నేరడిగుంటలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**–ఒగ్గు సాయికిరణ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండగ సందర్భంగా గ్రామంలో భారీ ఏర్పాట్లు**



**అందోలు, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):** అందోలు మండలం నేరడిగుంట గ్రామంలో బతుకమ్మ పండగ సంబరాలు అంబరాన్నంటాయి. ఒగ్గు సాయి కిరణ్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా గ్రామంలో భారీ ఏర్పాట్లు చేసి పండగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో బతుకమ్మ సంబరాలు స్పెషల్ అట్రాక్షన్ గా జరిగాయి. గ్రామానికి చెందిన యువకుడు ఒగ్గు సాయి కిరణ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండగకు అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహించారు. గ్రామ చెరువు వద్ద ప్రత్యేకంగా స్టేజ్ ఏర్పాటు చేసి, డీజే సౌండ్ తో కళాకారులచే పాడించిన పాటలు మహిళలను ఎంతగానో అలరించాయి. రికార్డు స్థాయిలో వేలాది మందిగా హాజరైన మహిళలు బతుకమ్మను పూజించి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. బతుకమ్మ ఆట పాటలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మహిళలకు మొదటి, ద్వితీయ బహుమతులను ప్రదానం చేశారు. పండగ సందర్భంగా ప్రత్యేకంగా కళాకారులను పిలిపించారు. కళాకారులు ఆర్కెస్ట్రా, బతుకమ్మ పాటలు పాడుతూ డ్యాన్స్ లు చేస్తూ అందరినీ ఎంతగానో అలరించారు. పుట్టి పెరిగిన గ్రామానికి సేవ చేయాలనే తపన నాది: ఒగ్గు సాయి కిరణ్ పుట్టి పెరిగిన గ్రామానికి సేవ చేయాలనే తపనతోనే పార్టీలకు అతీతంగా సొంత డబ్బులతో ఇదంతా చేస్తున్నట్లు యువకుడు ఒగ్గు సాయి కిరణ్ తెలిపారు. తల్లిదండ్రుల ఆశీర్వాదం, గ్రామ ప్రజల ఆశీర్వాదం తో బతకమ్మ పండగ సంబరాలు ఇంత ఘనంగా నిర్వహిస్తున్నానని, ప్రతి సంవత్సరం గ్రామంలో మరింత వినూత్నంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తానని అన్నారు. ఇటీవల జరిగిన వినాయక ఉత్సవాల్లో కూడా గ్రామ ప్రజల శ్రేయస్సు కోరే లడ్డువేలం పాటలో పాల్గొని 25 లక్షలకు దక్కించుకొని గ్రామస్తులందరికీ పంచిపెట్టినట్లు తెలిపారు. నేను పుట్టి పెరిగిన గ్రామం బాగుండాలనే సదుద్దేశంతో ఆ భగవంతుడిని వేడుకొంటూ గ్రామస్తులందరూ పాల్గొనే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు తాను పూనుకున్నట్లు పేర్కొన్నారు.

## గ్రీవెన్స్ డే : బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# దుర్గమ్మ సన్నిధిలో విలువిద్య ప్రదర్శన,,,

బాణం కొట్టు డబ్బులు పట్టు 70 మంది
విలువిద్య పోటీలో పాల్గొన్నారు,,,
నవదుర్గ ఉత్సవ కమిటీ యువ జ్యోతి సాంస్కృతిక కార్యక్రమాలు,,
గణపతి శివాజీ రాముడు లక్ష్మణుడు అర్జునుడు హనుమంతుడు
దుర్గామాత వేషాలతో అలరించిన చిన్నారులు,,,,,
అద్భుతంగా రసవంతంగా సాగిన విలువిద్య పోటీలు,
విజేతలకు నగదు బహుమతి మెమోటోల్ల బహుకరణ,,,,

**రామాయంపేట ప్రజా జ్యోతి సెప్టెంబర్ 30 దుర్గా** నవరాత్రుల్లో కామాయంపేట పట్టణంలో నవదుర్గ ఉత్సవ కమిటీ స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో విలువిద్య ప్రదర్శన సాంస్కృతిక వేషాధారణ కార్యక్రమాలు నిర్వహించారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గణపతి హనుమంతుడు రాముడు లక్ష్మణుడు దుర్గామాత శివాజీ అర్జునుడు వేషాలతో పాటల పై నృత్యం చేశారు. అనంతరం బాణం కొట్టు డబ్బులు పట్టు అని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన టార్గెట్ ను చేదించడానికి క్రీడాకారులు 70 మంది పోటీలో పాల్గొన్నారు. ఆత్యధికంగా 2 వందల పాయింట్లు కస్తూరి హర్షవర్ధన్ చందు విష్ణు తదితరులు సాధించారు. విజేతలకు బహుమతితోపాటు మెమోటలు యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ నవదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు దోమకొండ సిద్ధ రాములు అందజేశారు. మాసుల శంకర్.మరుకు





వెంకటేశం. మర్కు సత్యనారాయణ. శ్రీకాంత్ వెన్నెల కిరణ్. నవదుర్గ ఉత్సవ కమిటీ నిర్వాహకుడు దోమకొండ శ్రీనివాస్.దుర్గామాతగా గాయత్రి.రాముడు గా చందు. లక్ష్మణుడిగా పోచమ్మ ల అనిల్ శివాజీగా పోచమ్మల శశి. హనుమంతుడిగా కాత్రాల నందు.గణపతి బసవయ్య. అర్జునుడిగా విష్ణు నాయక్ వేషాలు ధరించారు.

# చదువుల తల్లి సరస్వతీ దేవి కటాక్షం అందరిపై మెండుగా ఉండాలి

-భవానీ మాతను దర్శించుకున్న సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు

**అందోలు, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవములో బాగంగా జోగిపేట పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద నెలకొల్పిన శ్రీ భవానీ మాత మంటపంలోని అమ్మవారు సరస్వతీ మాత అవతారంలో దర్శనమిచ్చింది. దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు తాము సరస్వతీ మాత ను దర్శించుకొని చదువుల తల్లి సరస్వతి మాత కటాక్షం పట్టణ ప్రజలందరిపై మెండుగా ఉండాలని కోరుకున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. సోమవారం బిఆర్ఎస్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్లు డి బి నాగభూషణం, మల్లిఖార్జున్, మాజీ ఎంపీపి రామ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, మహేష్ యాదవ్, రొయ్యల సత్యం, సాయిలు, అకుల శంకర్, దిలీప్ జైన్, రమణ, నర్సింలు, ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా జోగినాథ్ పూజ కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరికి ఉత్సవ



కమిటీ నిర్వాహకులు పులుగు గోపాల్ సన్మానం చేశారు. దేవీ నవరాత్రులు ప్రారంభం అయినప్పటి నుండి పట్టణంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవములు నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారు చదువుల తల్లి సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తజనులతో ఆలయ ప్రాంగణం సందడి సందడిగా మారింది.

# అమ్మను ప్రసన్నం చేసుకోవడానికి కుంకుమార్చన ఉత్తమ సేవ

-కుంకుమార్చన సందర్భంగా
భారీ సంఖ్యలో తరలివచ్చిన
మహిళా భక్తులనుద్దేశించి పూజారి ఆనంద్ శర్మ



**అందోలు, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** మహిళలు సౌభాగ్యంతో విరాజిల్లడానికి, అమ్మను ప్రసన్నం చేసుకోవడానికి కుంకుమార్చన ఉత్తమ సేవ అని పూజారి ఆనంద్ శర్మ అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని కన్సాన్ పల్లి దుర్గా మాత ఆలయంలో కొలువైన అమ్మవారు సోమవారం సరస్వతీ మాత అవతారంలో దర్శనమిచ్చింది. గ్రామంలో సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా సాయంత్రం ఆలయం వద్ద నిర్వాహకులు కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. అమ్మ వారికి ఎంతో ప్రీతికరమైన కుంకుమార్చన సేవలో పాల్గొనడానికి మహిళామణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పూజారి ఆనంద్ శర్మ సూచనలను పాటిస్తూ అమ్మను వేడుకుంటూ మహిళా భక్తులు క్రతువు నిర్విఘ్నంగా పూర్తిచేసారు. అనంతరం అర్చించిన కుంకుమను అమ్మవారి పాదాల వద్ద సమర్పించి అమ్మను వేడుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహిళలు ఇంట్లో నిత్యం పూజలో పాటించాల్సిన నియమాల విషయంలో పూజారి ఆనంద్ శర్మ పలు సూచనలు చేశారు. కాగా అమ్మవారు సోమవారం ఉదయం సరస్వతీ మాత అవతారంలో దర్శనం ఇవ్వగా తల్లిదండ్రులు ఉదయం నండి తల్లిదండ్రులు తమ పిల్లలను ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేయించడం, సాయంత్రం జరిగిన కుంకుమార్చన, బతుకమ్మ సంబరాల వేడుకల సందర్భంగా తరలివచ్చిన భక్తజన సందోహంతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించిన శాసనసభ్యులు . డాక్టర్ పి సంజీవరెడ్డి .



**కల్హే ర్. 29.సెప్టెంబర్. ఽప్రజాజ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హేర్ మండలం, కృష్ణాపూర్ గ్రామానికి చెందిన మల్లొడ్డి వసంత, అనుషమ్మ, బిబిపేటకు చెందిన ఎర్ర మరియమ్, దేవనపల్లికి గ్రామానికి చెందిన పెంటపోయిన రుక్మిణి, మహదేవ్ పల్లి చెందిన నాగమణిలకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డ పెళ్లిళ్లకు వరమని అన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ కల్యాణ లక్ష్మి జక్కులను ఇవ్వడం జరుగుతుందని అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఎఅర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఎట్టి సదుపాయాన్ని ఉపయోగించుకోగలరు ఇట్టి సదుపాయాన్ని ఉపయోగించుకోగలరు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరి క్షేమాన్ని మరియు అభివృద్ధిని కోరుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సి ఎల్లప్పుడూ ప్రజల కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రికి మన కార్యకర్తలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి ముందుంటుందని తెలిపారు. అని ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు యువ నాయకుడు మల్డొడ్డి తుకారాం.. మహదేవ్ పల్లి కాంగ్రెస్ నాయకుడు నాగధర్ పోచయ్య. కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీసీ ముద్దుబిడ్డ నూకల సాయి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు...

యాంకర్ ఫ్లోక్ సింగర్లతో ఆడపడుచులకు బతుకమ్మ సంబరాలతో ఆట పాటలు అందించారు.



**మనోహరాబాద్, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి)** మండలంలోని కొండాపూర్ గ్రామంలో బీసీ ముద్దుబిడ్డ అన్నా అంటే నేనున్నానని అడుగుజాడలో ఉంటూ ఆడపడుచులకు ధైర్యంగా ఉండి నూకల సాయి యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. డీజే పాటలతోపాటు ఫ్లోక్ సింగర్లతో యాంకర్లతో పాటు గ్రామంలోని ఆడపడుచులను ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. నూకల సాయి యాదవ్, మాట్లాడుతూ బతుకమ్మ అంటే ఆడపడుచులకు పెద్ద సంబరమైన పండుగని బతుకమ్మ పూలను పూజించే గ్రామ ఆడపడుచులు గౌరవించడం ఎంతో విశేషమని ఆయన కొనియాడారు. గ్రామంలో సోమవారం, బతుకమ్మ సంబరాలు జరగడం ఎంత విశేషమని నూకల సాయి యాదవ్ అన్నారు. ఆడపడుచులు బతుకమ్మ పూలనే పూజించడమే కాకుండా గ్రామ ప్రజలు బాగుండాలని అందరు బాగుంటే అందులో మనం ఉంటామని కోరుకుంటారని కొండాపూర్ గ్రామ ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా రామాయంపేటలో సద్దుల బతుకమ్మ పండుగ,,,,





**ఆనందోత్సాలతో మహిళలు బతుకమ్మ ఆటలు పాటలు,,,,,**

**కరుణించిన వానదేవుడు ఆడపడుచులకు**

**అంది వచ్చిన బతుకమ్మ వేడుకలు,,,,**

**సాయంత్రం వేళ వెంకయ్య చెరువు**

**సర్వయ్య కుంట బతుకమ్మల సందడి,,,**

**బతుకమ్మ చెరువుల వద్ద భారీ బందు బస్సు భద్రత ఏర్పాట్లు**

**,,, ప్రజా జ్యోతి రామయంపేట్ సెప్టెంబర్ 30** రామాయంపేట పట్టణంలో మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరిగాయి.గత రెండు రోజుల నుండి బతుకమ్మకు కావలసిన రకరకాల తంగేడు గడ్డిపూలు అడవిచేమంతి గుమ్మడి ఆకులు తామర పూలను బజారులో దుకాణాలు వెలిశాయి. పట్టణం నుండే కాకుండా చుట్టుముట్టు మండలాల నుండి బంజారా మహిళలు పురుషులు తెచ్చి అమ్మడం జరిగింది. గౌనుగు పూలు దొరకపోవడంతో అధిక ధర కైనా ఖరీదు చేసి ప్రతి ఇంట్లో బతుకమ్మను అనేక రకాల పూలతో అలంకరించారు. పసుపుతో గౌరమ్మను చేసి బతుకమ్మలు పెట్టి వెంపలి చెట్టును గౌరమ్మ బతుకమ్మల మధ్యలో పెట్టి పసుపు కుంకుమ వేసి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు గంటసేపు జానపద బానిలో బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. కెసిఆర్ కాలనీ వెంకటేశ్వర కాలనీ ఏడిదిలే ఎల్లమ్మ కాలి నుండి సర్వయకుంట్లకు బతుకమ్మలను తీసుకువచ్చి నిమజ్జనం చేశారు.రామాయంపేటలో అనాదిగా పట్టణంలోని పాత పట్టణం వెంకయ్య చెరువులోకి తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు.. పట్టణ మున్సిపల్ అధికారులు సిబ్బంది చెరువుల వద్ద జెసిబి లతో మరమ్మతు చేయించి బతుకమ్మలు వేయడానికి అనుకూలంగా మార్చారు. దారి వెంబడి ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయించారు. అధికార నాయకులు దగ్గరుండి పనులు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది చెరువుల వద్ద పక్కన ఉన్న రోడ్లపై ట్రాఫిక్ ని అదుపు చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**కలెక్టర్ పి. ప్రావీణ్య**

**కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలి**

**ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721**




**సంగారెడ్డి , సెప్టెంబర్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ౧- రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ, శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని అన్నారు ఈ నేపథ్యంలో నేటి నుంచే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుందని, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లలో తగిన వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎంపీపీలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు స్థానిక స్థాయిలో అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి ఎన్నికల సామగ్రి, సిబ్బంది, రవాణా తదితర ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో స్థానిక ఎన్నికల సమాచారం కోసం తెలుసు కోవడానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ లో ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు, సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా ఈ హెల్ప్ లైన్ ద్వారా వెంటనే సమాచారం తెలుసుకోవచ్చానని అన్నారు .ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకి రెడ్డి ,అదనపు జడ్పీసీఈఓ స్వప్న ,డి పి ఓ సాయిబాబా, జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు నగార మొగిన వేలా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

**వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్టేట్ ఎన్నికల కమిషన్..**

**ఎలెక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల ప్రకావర్తన నియమావళికి లోబడి విధులు నిర్వహించాలి.**

**లిజిల్లా పోలీసు అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు..**




**సంగారెడ్డి సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో, ఎన్నికలు సజావుగా జరగడానికి కాలసిన అన్నిరకాల ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాలని వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీలతో ఎస్టేట్ ఎన్నికల కమిషన్.. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ.. జిల్లా పోలీసు అధికారులకు పలు సూచనలు చేస్తూ.. ఎన్నికలు సజావుగా జరగడానికి కావలసిన అన్నిరకాల ముందస్తూ.. ఏర్పాట్లను చేసుకోవాలని, గత ఎన్నికలలో చెడు నడత కలిగిన వారిని సత్:ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. యస్.హెచ్.ఒ. లు తమ ఏరియాలో గల పోలింగ్ స్టేషన్స్ మరియు పోలింగ్ లోకేషన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ ను తప్పనిసరిగా సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన కనీస వసతుల గురించి, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర సరిహద్దుల నుండి ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేదని, అంతర్ రాష్ట్రా, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్తలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించడం జరిగింది. సోషల్ మీడియా వేదికగా ఎన్నికలను ప్రభావితం చేసే, పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచేలా వ్యాకయ్యలు చేసిన, పోస్టులు పెట్టిన సంబంధిత వ్యక్తులపై, గ్రూప్ అడ్మిన్ లపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అధికారులు సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ లలో ఉండాలని, ఏ చిన్న సంఘంటన జరిగిన త్వరితగతిన స్పందించాలని ఎస్పీ గారు ఆదేశించారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**వెల్దుర్తి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29** వెల్దుర్తి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. ఆయా గ్రామాల్లో మహిళలు వివిధ రకాలపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ముందు తమ ఇంటి ఎదుట వేసిన ముగ్గులో బతుకమ్మలను ఉంచి పాటలు పాడారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ముఖ్య కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఆట పాటలతో ఆడిపాడారు. కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నాయి. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు